క్లుప్తంగా

రేపు ఆలయ హుండీ లెక్కింపు

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామ శివారులోని శ్రీఆంథోల్ మైసమ్మ దేవాలయ హుండీని ఈ నెల 29న (శనివారం) లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.మోహన్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు చెక్కుల పంపిణీ

అడ్డగూడూరు : మండలానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ శేషగిరి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరుకానున్నట్లు తెలిపారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల పోలీస్ స్టేషన్‌ను రామన్నపేట సీఐ ఎం. వెంకటేశ్వర్లు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

యాదగిరిగుట్ట: గుంతలమయంగా మారిన యాదగిరిగుట్ట నుంచి పాతగుట్టకు వెళ్లే ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరుతూ సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ , జిల్లా కార్యవర్గ సభ్యురాలు బండి జంగమ్మ, జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బూరి శ్రీధర్, పేరబోయిన మహేందర్, గోరేటి రాములు, గోపగాని రాజు, పుష్ప, మల్లయ్య, రాయగిరి బాలకిషన్, టాంగా కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం కాటం, గుండు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పారుపల్లి పాల సంఘం చైర్మన్‌గా జూకంటి వీరయ్య

రాజాపేట : మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికను గురువారం నిర్వహించారు. పాల సంఘం చైర్మన్‌గా జూకంటి వీరయ్య, డైరెక్టర్లుగా చిన్నం బాలరాజు, రాంపల్లి నాగయ్యలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రైతులు కాలె నర్సింహులు, డైరెక్టర్లు యాకయ్య, మహేందర్, మహేష్, నాగేసమ్మ, బిక్షపతి, వీరయ్య, రాపోలు లక్ష్మారెడ్డి, గౌర బక్కయ్య, సీతాల వీరయ్య, నవీన్, కల్యాణ్ పాల్గొన్నారు.

ఇంద్రపాలనగరం పాల సంఘం చైర్మన్‌గా సత్యనారాయణ

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం పాల సంఘం ఎన్నికను గురువారం నిర్వహించారు. చైర్మన్‌గా సింగనబోయిన సత్యనారాయణ, డైరెక్టర్లుగా పగడాల రవిశంకర్, సింగనబోయిన అశోక్‌లు ఎన్నికయ్యారు. చైర్మన్, డైరెక్టర్లను బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రం, నాయకులు రాస వెంకటేశం, గర్దాసు కర్ణాకర్, పగుడాల వెంకటేశం, డైరెక్టర్లు గోర్ల సత్యనారాయణ, గర్దాసు దామోదర్, కొలను పాండు, తెడ్డు కవిత, సుజాత అభినందించారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో మదర్ డెయిరీ పాల సంఘం ఎన్నికను గురువారం నిర్వహించారు. చైర్మన్‌గా సీస నాగేంద్ర స్వామి గౌడ్, డైరెక్టర్లుగా వట్టిపల్లి బాలరాజ్ గౌడ్, కేతవత్ జయరాం నాయక్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీస మనోహర్, సీస రమేష్, గుండ్లపల్లి వెంకటేష్, కేతావత్ ఉపేందర్ నాయక్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

ఆత్మకూరు(ఎం) : రైతులు తీసుకున్న పంట రుణాలను సకాలంలో చెల్లించాలని పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన రైతు సేవా సహకార పరపతి సంఘం సర్వ సభ్య సమావేశంలో మాట్లాడారు. రైతుల అవసరాల కోసం సంఘం ఆవరణలో గోడౌన్ నిర్మాణం చేసినట్లు తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులను, విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ యాస కవిత, వైస్ చైర్మన్ గందమల్ల జహంగీర్, డైరెక్టర్‌లు పంజాల వెంకటేష్, పుట్ట నిర్మల, తండ నర్సింహ, ఎగ్గిరి యాదగిరి, నోముల వెంకట్ రెడ్డి, సీఈఓ కిరణ్ పాల్గొన్నారు.

తేనెటీగలు దాడి.. ఇద్దరికి గాయాలు

మోత్కూరు : తేనెటీగలు దాడి చేయడంతో ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన గురువారం మున్సిపల్ కేంద్రంలో జరిగింది. వివరాల ప్రకారం.. మోత్కూరు, గుండాల మెయిన్ రోడ్డు వెంట విద్యుత్ తీగలు చెట్లకు తగులుతున్నాయని విద్యుత్ హెల్పర్ మొలకల మధు జంగల్ కటింగ్ చేస్తుండగా ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేయడంతో మధుతో పాటు రైతు బుంగపట్ల శ్రీహరి గాయపడ్డారు. తేనెటీగలు దాడిలో గాయపడిన శ్రీహరి వాంతులు, విరేచనాలు చేసుకున్నారు.

రాంలింగంపల్లిలో తాగునీటి కష్టాలు

- పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్ నిరుపయోగం
- మిషన్ భగీరథ నీటిని గృహావసరాల నీటితో కలిపి సరఫరా చేస్తుండడంతో ఇబ్బందులు
- నెలరోజులుగా గ్రామంలో తాగునీటిని సరఫరా చేస్తున్న దాతలు



దాత ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న ప్రజలు



క్యాన్లలో తాగునీటిని తీసుకెళ్తున్న గ్రామస్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని రాంలింగంపల్లి గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ మూడు నెలలుగా పనిచేయకపోవడం.. మిషన్‌భగీరథ వాటర్‌ను గృహావసరాల నీటితో కలిపి సరఫరా చేస్తుండడంతో గ్రామంలో తాగునీటి కష్టాలు నెలకొన్నాయి. గ్రామంలో ఉన్న వాటర్ ప్లాంట్ 3 నెలలుగా పనిచేయకున్నా పట్టించుకొనేవారే కరువయ్యారు.

దాతల సహకారంతో నీటి సరఫరా

వాటర్ ప్లాంట్ పనిచేయకపోవడంతో గ్రామ ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతుండడంతో గ్రామానికి చెందిన ఓ దాత నిత్యం గ్రామానికి ట్యాంకర్ ద్వారా 1000 లీటర్ల తాగునీటిని తీసుకొచ్చి సరఫరా చేస్తున్నారు. ఈ ట్యాంకర్ మధ్యాహ్న సమయంలో వస్తుండడంతో ఉదయం పనులకు వెళ్లిన గ్రామస్తులు తాగునీటిని వినియోగించుకోలేకపోతున్నారు. గత్యంతరం లేక సమీపంలో ఉన్న ఇంద్రియాల, ఇటు గౌస్‌కొండ గ్రామాలకు వెళ్లి వాటర్‌ఫిల్టర్‌ల వద్ద నీటిని కొనుక్కొని వస్తున్నారు. సైకిల్, బైక్‌లేనివారు, వృద్ధులు దూరప్రాంతాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా రాంలింగంపల్లి పరిధిలోని తండాలో గృహావసరాలకు వినియోగించే బోరు సైతం ఎండిపోయింది. తండాలో గృహావసరాల నీటికోసం, మరోవైపు తాగునీటి కోసం ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. కొద్ది రోజులుగా గ్రామ పంచాయతీ ట్యాంకర్‌తో రోజు విడిచి రోజు ఇంటింటికి గృహావసరాల నీటిని సరఫరా చేస్తున్నా అవి సరిపోకపోవడంతో తండావాసులకు నీటి ఇబ్బందులు పడుతున్నారు. అయితే పంచాయతీ అధికారులు, పాలకులు గ్రామంలో నెలకొన్న తాగునీటి కష్టాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బోరు ఎండిపోయింది



తండాకు నీటిని అందించే బోరు ఎండిపోయింది. కనీసం తాగడానికి కూడా నీరు సరఫరా కాకపోవడంతో 2 కిలోమీటర్లు గౌస్‌కొండ గ్రామానికి వెళ్లి తాగునీటిని తెచ్చుకుంటున్నాం. వారం రోజులుగా గృహావసరాలకు ట్యాంకర్‌లలో నీటిని పోసిపోతున్నారు. ఆ నీటిని కూడా అరకొరగా సరఫరా చేస్తుండంతో ఇళ్లలో స్నానాలు చేయడానికి, బట్టలు ఉతుక్కోవడానికి ఇబ్బందులు పడుతున్నాం.

–రమావత్ సక్రి, రాంలింగంపల్లి తండా

వాటర్‌ప్లాంట్ బాగుచేయాలి



వాటర్ ప్లాంట్ పనిచేయక మూడు నెలలవుతుంది. వాటర్ ప్లాంట్‌ను ఎవరు పట్టించుకోవడం లేదు. తాగునీరు లేక నానా ఇబ్బందులు పడుతున్నాం. గ్రామంలో నెలకొన్న తాగునీటి కష్టాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను బాగు చేయాలని కోరుతున్నాం.

–మన్నెం సుశీల, రాంలింగంపల్లి

ఇబ్బందులు పడుతున్నాం



గ్రామంలో ఉన్న వాటర్ ఫిల్టర్ పనిచేయకపోవడంతో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. గ్రామానికి వస్తున్న ట్యాంకర్ కోసం పగలంతా ఎదురుచూడాల్సి వస్తుంది. ట్యాంకర్ వచ్చే సమయానికి అందుబాటులో లేకుంటే అంతే సంగతులు. తాగునీటి కోసం ఇతర గ్రామాలకు వెళ్లి తెచ్చుకోలేకపోతున్నాం. ఇంటికి చుట్టం వస్తే నీళ్లిచ్చే పరిస్థితిలేదు.

–మండల అంజమ్మ, రాంలింగంపల్లి గ్రామం

వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవంలో ఉద్రిక్తత

- శిలాఫలకంపై ఎమ్మెల్యే పేరు కన్పించకుండా రాయించారని నిరసన
- శిలాఫలకం లేకుండానే వాటర్ ట్యాంకును ప్రారంభించిన జెడ్పీ చైర్మన్



వాటర్ ట్యాంకు ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు రూ.18 లక్షల వ్యయంతో నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవంలో పలువురు నిరసన తెలపడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. గురువారం పాటిమట్ల గ్రామంలో వాటర్ ట్యాంకును జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి ప్రారంభించాల్సి ఉండగా శిలాఫలకంపై ఎమ్మెల్యే మందుల సామేల్ కన్పించకుండా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ వద్ద నిరసన తెలుపుతు ఆందోళనకు ది గారు. అంతకుముందే అక్కడ శిలాఫలకం లేకుండా చేశారు. ప్రారంభోత్సవానికి వచ్చిన జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిని వాటర్ ట్యాంక్ ప్రారంభించొద్దని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ట్యాంకు నిర్మాణం పనులు అసంపూర్తిగా ఉన్నాయని.. ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. శిలా ఫలకంపై కింద భాగాన ఎమ్మెల్యే సామేల్ పేరు కనీకనపడని విధంగా రాయించారని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కాగా ప్రోటోకాల్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసుకోవాలని, ఆ విషయం అధికారులు చూసుకుంటారని జెడ్పీ నిధులతో నిర్మించి వాటర్ ట్యాంకు తాను ప్రారంభిస్తానని చెప్పి శిలాఫలకం లేకుండానే ఆయన వాటర్ ట్యాంకును ప్రారంభించారు. శిలాఫలకం లేకుండా చేసినవారిపై కేసు నమోదు చేయాలని ఎస్ఐ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి, మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, కార్యదర్శి గజ్జి మల్లేష్, సోంమల్లు, విష్ణుమూర్తి , ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ రాం ప్రసాద్, ఏఈ వెంకటేష్, పాల్గొన్నారు.

కల్వర్టు, సీసీ రోడ్డు ప్రారంభం

అడ్డగూడూరు : మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామంలో జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన కల్వర్టు, సీసీ రోడ్డును గురువారం జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, ఎంపీపీ దర్శనాల అంజయ్య, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి వెంకటేశ్వర్లు , యాకుబ్ రెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

రేపు ఆరోగ్య సూత్రాలపై అవగాహన సదస్సు

భువనగిరి : ఈ నెల 29న(శనివారం) పట్టణ కేంద్రంలోని రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌లో గాంధీ గ్లోబల్ సంస్థల ఆధ్వర్యంలో ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్ర, డాక్టర్ పద్మల సహకారంతో ఆరోగ్య సూత్రాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ మెరుగు మధు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి ఇబ్బందులు పడుతున్న వారు సదస్సుకు హాజరై ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకునే మార్గాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ సలావుద్దీన్ ,కొత్త బాల్రాజ్, కే సుభాష్, డాక్టర్ సురేందర్ పాల్గొన్నారు.

సేంద్రియ సాగుపై రైతులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న సేవ్ ఫౌండేషన్ సీఈఓ మూల కృష్ణ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురం గ్రామంలోని స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో గురువారం సేవ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సేవ్ స్వచ్ఛంద సంస్థ సీఈఓ మూల కృష్ణ మాట్లాడుతూ సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. ఆధునిక పనిముట్ల వాడకంతో కూలీల ఖర్చు తగ్గించుకోవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ సేంద్రియ పద్ధతిలో పంటలు, కూరగాయలు పండించాలని సూచించారు. అనంతరం జీవ ఎరువుల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా తయారు చేసి చూపించారు. కార్యక్రమంలో ఎస్ఆర్టీఆర్ఐ సంస్థ డైరెక్టర్ పీఎస్ ఎస్ఆర్ లక్ష్మి, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హెలెన్ కెల్లర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

భువనగిరిటౌన్ : చిన్న తనం నుంచే మూడు రకాల వైకల్యాలను జయించి, అసాధారణ ప్రతిభను కనబర్చిన హెలెన్ కెల్లర్ జీవితం మనకు ఆదర్శం కావాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుల ధరణికోట నర్సింహ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణలో జరిగిన 'హెల్లన్ కెల్లర్' 144 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్లన్ కెల్లర్ పుట్టుకతోనే చెవుడు,మూగ, అంధత్వం కల్గి ఉన్నా, అధైర్య పడకుండా ఆమె వికలాంగుల, మహిళల హక్కుల కోసం కృషి చేసారన్నారు. హెల్లన్ కెల్లర్ రచయితగా, సంఘసంస్కర్త గా చేసిన సేవలు మరువలేనివని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, జాగిళ్ళపురం అయిలయ్య, వెంకటేశ్వర్లు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కల్లూరి మల్లేశం

రామన్నపేట : జూలై 27,28 తేదీల్లో నిర్వహించనున్న సీఐటీయూ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సీఐటీయూ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్‌కోడ్ అసంఘటిత రంగ కార్మికులకు నష్టం కలిగిస్తుందని ఆరోపించారు. పంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు, మెడికల్ ఎంప్లాయిస్‌కు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు గౌరిగె సోములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.యాదమ్మ, ఎండీ పాష, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బత్తుల దాసు, బందెల భిక్షం, గన్నెబోయిన విజయభాస్కర్, బాలరాజు, నకిరేకంటి రాము, వేముల సైదులు, భిక్షం పిట్టల శ్రీనివాస్, మల్లేషం, నర్సింహ, నాగరాజు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఫీజుల దోపిడీని అరికట్టాలని వినతి

వలిగొండ : ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు తనిఖీ నిర్వహించి పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలను సీజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మైసోల్ల నరేందర్, ఏసోఫ్ ఫర్దిన్, తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపులేని ప్రైవేట్ పాఠశాలల బస్సులను సీజ్ చేయాలి

భువనగిరి క్రైమ్ : గుర్తింపులేని ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేయాలని టీఎస్ఎస్ఏఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆరెపల్లి రాము గురువారం జిల్లా రవాణా అధికారి సాయికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి సిద్దగోని ధనుంజయ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మాటూరి శ్రీనివాస్, భువనగిరి పట్టణ కార్యదర్శి సిరికొండ సైదులు, సాయి పాల్గొన్నారు.

చిట్టిమల్ల సంధ్యకు సన్మానం

యాదగిరిగుట్ట: ఫిజికల్ ఎడ్యూకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్టు (టీఎస్ పీఈసెట్)లో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించిన మోటకొండూర్ మండలానికి చెందిన చిట్టిమల్ల సంధ్యను గురువారం యాదగిరిగుట్ట జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మాలతి, మంజుల, రాధా, నిర్మల, శోభారాణి, సబిరా పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : మండలంలోని సర్నేనిగూడెం గ్రామానికి చెందిన కంచర్ల సత్తయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి గాయపడ్డాడు. గీతా కార్మికుడికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (కానా)ట్రస్ట్ సమకూర్చిన రూ. 20వేల ఆర్థికసాయాన్ని కల్లు గీతా కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. జయరాములు, ఎక్సైజ్ సీఐ బాలాజీనాయక్, ఎస్ఐ శంకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు రాగీరు క్రిష్ణయ్య, నాయకులు బి.బాలరాజు, పల్సాము స్వామి, కందూరి అంజయ్య, గంగదేవి జమ్మయ్య, కూనూరు మల్లేశం, నీల రాజు పాల్గొన్నారు.

వలిగొండ : అనారోగ్యంతో బాధపడుతున్న మండలకేంద్రంలోని శివాజీ యువజన సంఘం సభ్యుడు జొర్క వెంకటేశంను గురువారం ఆ సంఘ సభ్యులు పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ. 52 వేల ఆర్థికసాయం అందజేశారు.

రేషన్ కార్డులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

మోత్కూరు : ప్రభుత్వం నూతన రేషన్ కార్డులపై స్పష్టత ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చి హామీ మేరకు వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆత్మకూరు(ఎం)లో గ్రామ సభ

ఆత్మకూరు(ఎం): గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని ప్రత్యేక అధికారి ఎస్‌డీ నిరంజన్‌వలీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, ఎంపీఓ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

గీతా కార్మికుడికి గాయాలు

రామన్నపేట : తాటిచెట్టు పైనుంచి కిందపడడంతో గీతకార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం మండలంలోని సిరిపురం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పబ్బు నర్సింహ గ్రామంలోని మైశమ్మకుంట సమీపంలో తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డాడు. తీవ్ర గాయాలపాలైన నర్సింహను రామన్నపేట ప్రభుత్వ తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : రైతు సంక్షేమమే ధ్యేయంగా పీఏసీఎస్ పాలకర్గం పనిచేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం సింగిల్‌విండో కార్యాలయంలో 23వ కార్యవర్గ సమావేశాన్ని చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. దత్తప్పగూడెంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్‌ను పునఃరుద్ధరణ పనులపై, గత సంఘం ఆర్థిక లావాదేవీలు, గోదాం నిర్మాణ పనులపై సమావేశంలో చర్చించారు. పంట రుణాల కోసం రూ.2 కోట్లు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా అందించాలని ఎమ్మెల్యే సామేల్‌ను చైర్మన్ కోరారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో డైరెక్టర్లు డాక్టర్ గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, కారుపోతుల ముత్తయ్య, తాళ్లపల్లి స్వామి, జిట్ట లక్ష్మయ్య, బండ పద్మ, బుషిపాక సుజాత, ఆకుల వెంకటేశ్వర్లు, పురుగుల మల్లయ్య, దేవసరి రాములు, సంఘం సీఈఓ కె.వరలక్ష్మి పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలో వడ్డీ కూడా మాఫీ కాలేదు

గత ప్రభుత్వంలో రూ.1లక్ష రుణమాఫీ నాలుగు దఫాలుగా ఇవ్వడంతో రైతులకు తీసుకున్న రుణంలో వడ్డీ కూడా మాఫీ కాలేదని ఎమ్మెల్యే మందుల సామేల్ విమర్శించారు. గురువారం వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపు పూర్తవుతుందన్నారు. మోత్కూరు రైతు సేవా సహకార సంఘంలో గత 20 సంవత్సరాలుగా జరిగిన అవకతవకలు, పేరుకపోయిన అక్రమాలపై విచారణ కమిటీ వేయాలన్నారు. సమావేశంలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, నాయకులు పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, పేలపూడి వెంకటేశ్వర్లు, రాచకొండ బాలరాజు గౌడ్, అంతటి నర్సయ్య, మల్లారెడ్డి, కనకయ్య, దుర్గయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇవ్వాలని, పింఛన్లు పెంచి అందజేయాలన్నారు. కార్యక్రమంలో పూలమ్మ, బాలమ్మ, తుమ్మల నాగమణి, ఎండీ జహంగీర్, లక్ష్మీ, సావిత్రి పాల్గొన్నారు.


ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

మోటకొండూర్: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని యాక్షన్‌ఎయిడ్ హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురపంగ శివలింగం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వాతావరణ మార్పులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, గీత, వీణా, నవనీత, నర్మద తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

వలిగొండ : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి పవిత్రాత్మ పాఠశాల వరకు ఏర్పాటు చేసిన డివైడర్ కు హెచ్చరికల బోర్డులు, ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం డివైడర్ వద్ద నిరసన తెలిపారు. మండల కేంద్రంలోని రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి, తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, మండల నాయకులు రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య,రంగారెడ్డి, సలిగంజి మురళీ కృష్ణ, నర్సింహ, ముత్యాలు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శంకరయ్య

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కళాశాల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అంతకుముందు కళాశాలలో మొక్కలు నాటారు. నూతన ఏర్పాటు చేసిన కళాశాల గేట్‌ను ఆవిష్కరించారు. అనంతరం కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించిన కళాశాల ప్లానింగ్ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ చైర్మన్‌గా ప్రిన్సిపల్ లక్ష్మణ్ నాయక్, సెక్రటరీగా జైపాల్‌ను, నియమించారు. అంతకు ముందు ఈ కార్యక్రమంలో జనగాం ఉపేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, రేవతి, వెంకటేష్,హరిత తదితరులు పాల్గొన్నారు.

ప్రీస్కూల్ విద్య బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం



మోత్కూరు : శిక్షణలో మాట్లాడుతున్న కృష్ణవేణి

మోత్కూరు : ప్రీ స్కూల్ విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి తెలిపారు. మోత్కూరు ఐసీడీఎస్ కార్యాలయంలో మోత్కూరు, ఆత్మకూరు (ఎం), అడ్డగూడూరు, గుండాల మండలాల అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల అభివృద్ధి, పూర్వ బాల్య దశ, పూర్వ ప్రాథమిక విద్య ఆవశ్యకత, తరగతి గది నిర్వహణ, అభ్యసన విధానంపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ తరగతులను అంగన్‌వాడి టీచర్లు సద్వినియోగం చేసుకొని కేంద్రాలను బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీడీపీఓ జ్యోష్న, సూపర్‌వైజర్లు మంగమ్మ, జ్యోతమ్మ, మధురమ్మ, షమీమ్, యాకుపాషాబేగం , కోఆర్డినేటర్ ఆశమ్ పాల్గొన్నారు.

గుణాత్మక విద్యను అందించాలి

భూదాన్‌పోచంపల్లి : చిన్నారులకు గుణాత్మక విద్యను అందించాలని ఐసీడీఎస్ భువనగిరి అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని నారాయణగిరి అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లక్షురివైజ్డ్ ప్రీ స్కూల్ కరిక్యులమ్ ఫర్ ప్రీ ప్రైమరీ స్కూల్స్‌’పై శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

డీఈఓకు వినతి

భువనగిరి : విద్యార్థి సంఘాల పేరుతో ప్రైవేటు పాఠశాలల పై దాడులు చేస్తున్న నేపథ్యంలో అనుమతి లేకుండా పాఠశాలలోకి రాకుండా విద్యార్థి సంఘాలను నియంత్రించాలని కోరుతూ ట్రస్మా జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం డీఈఓ నారా యణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ట్రస్మా అధ్యక్షుడు పగిడాల జలంధర్‌రెడ్డి,కార్యదర్శి దుర్గాప్రసాద్,సభ్యులు అఖిల, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

రాజాపేట : మండలంలోని దూది వెంకటాపురం గ్రామంలో బాలవికాస్ హైదరాబాద్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వినోద్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను గురువారం ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూప బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇరగదిండ్ల వెంకటేష్, రాజు లక్ష్మణ్, వెంకటేష్, మాజీ ఎంపీపీ అరుణ బుచ్చిరెడ్డి, భరత్ కుమార్, చక్రిధర్, బాలనరసయ్య, చంద్రమౌళి పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన నాయకులు



మాజీ సీఎం కేసీఆర్‌తో ర్యాకల శ్రీనివాస్

భువనగిరి రూరల్ : మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్ గురువారం మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఆయన వ్యవసాయ క్షేత్రంలో కలిశారు. సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు.

మోత్కూరు : మాజీ సీఎం కేసీఆర్‌ను గురువారం మోత్కూరు మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఆయనను కలిసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, పానుగుల్ల విష్ణుమూర్తి, కె.సోంమల్లు ఉన్నారు.

క్రిమినల్ చట్టాలను వెనక్కి తీసుకోవాలి

భువనగిరి క్రైమ్ : కొత్తగా అమలులోకి రానున్న మూడు క్రిమినల్ చట్టాలను వెనక్కి తీసుకోవాలి ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి బార్ అసోసియేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రిమినల్ మేజర్ చట్టాలను ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ నెల 28 నుంచి బార్ అసోసియేషన్ జడ్జిలతో ప్రజల్లో విస్తృత చర్చ జరపాలన్నారు. పాసిస్టు ఎజెండా అమలు చేయడానికి పోలీసు వ్యవస్థకు విశేషంగా అధికారాలు కట్టబెట్టడంతో భారత రాజ్యాంగ హక్కులు అందుబాటులో లేకుండా పోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సోమయ్య, తడుక మోహన్, పాలడ్వంచ జగతయ్య, సహాయ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, సీస శ్రీనివాస్, చింతల రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు కిషన్, ఎండీ.నిహాల్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

టెస్కాబ్ చైర్మన్‌కు సన్మానం

యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ కేంద్ర కార్యాలయంలో టెస్కాబ్ నూతన చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వైస్ చైర్మన్ సత్తయ్యలను గురువారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా వారిని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

నూతన కార్యవర్గానికి..

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి అర్బన్ బ్యాంకు కార్యవర్గ సభ్యులు గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ తడక రమేష్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్‌తో పాటు డైరెక్టర్లను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, బ్యాంకు డైరెక్టర్లు కొండమడుగు ఎల్లస్వామి, ఏలే హరిశంకర్, భార్గవి, నాయకులు కుడికాల బాల్‌నర్సింహ, వెంకటేశ్ ఉన్నారు.